మరోసారి గెలిపిస్తే ముస్లింల సమస్యలపై పోరాడుతా

మసీదుల వద్ద ప్రచారంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా

మసీదు ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

ఖమ్మం, ఏప్రిల్ 12: వచ్చే నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యుడిగా మరోసారి తనను గెలిపిస్తే ముస్లింల సమస్యలపై పోరాడుతానని, వారి సమస్యల పరిష్కారం కోసం పార్లమెంటు సమావేశాల్లో మరోసారి గళం విప్పుతానని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. స్థానిక మైనార్టీ నాయకులతో కలిసి శుక్రవారపుపేట, బీకే బజారుల్లోని పలు మసీదుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింల సంక్షేమం కోసం గత కేసీఆర్ ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేసిందని గుర్తుచేశారు. తాను కూడా వారి సమస్యలపై పార్లమెంటులో పోరాడానని అన్నారు. ఈ సందర్భంగా మసీదుల వద్ద ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు తాజుద్దీన్, ఫిరోజ్, ఫారూఖ్ హుస్సేన్, ఇజాద్, తౌసిఫ్, అప్సర్, బాబీ, రెహ్మాన్, తాళ్లూరి జీవన్, రాజేశ్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఖమ్మం'లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మామిళ్లగూడెం, ఏప్రిల్ 12: ఖమ్మం నియోజకవర్గంలోని వివిధ 33/11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఖమ్మం టౌన్-2 ఏడీఈ రమేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందన్నారు. దానవాయిగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, సారథినగర్, వెంకటేశ్వర నగర్, జూబ్లీక్లబ్ ప్రాంతం, మేకల నారాయణ నగర్, కామంచికల్, దారేడు, ముత్యాలగూడెం, పాటివారిగూడెం, పడమటి తండా, జాన్‌బాద్‌తండా, రెడ్డితండాలైన్లలోనూ నిర్ణీత సమయాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని అన్నారు. అలాగే, నగరంలో టౌన్-5 ఫీడర్ రామాలయం సబ్ స్టేషన్ పరిధిలో కస్బాబజార్, స్టేషన్ రోడ్, బీకే బజార్, ఖిల్లా, చర్చి కాంపౌండ్, సుగ్గలవారి తోట, బ్రాహ్మణ బజార్, రిక్కా బజార్ తదితర ప్రాంతాల్లోనూ, ప్రకాశ్‌నగర్, ఎన్ఎస్‌పీ, మమత రోడ్ సబ్ స్టేషన్ల పరిధిలోనూ నిర్ణీత సమయాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని వివరించారు.

కొణిజర్ల మండలంలో..

కొణిజర్ల, ఏప్రిల్ 12: స్థానిక 33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలోని కొణిజర్ల, పెద్దగోపతి, కొదుమూరు గ్రామాల్లో శనివారం ఉదయం 8.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏన్కూరు మండలంలో..

వైరా టౌన్, ఏప్రిల్ 12: మండలంలోని తిమ్మారావుపేట 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా దీని పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 7.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వినియోగదారులు గమనించాలని, సహకరించాలని కోరింది.

వైరా పట్టణంలో..

వైరా టౌన్, ఏప్రిల్ 12: వైరా సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పట్టణవ్యాప్తంగా శనివారం ఉదయం 8.00 నుంచి 9.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. హనుమాన్ బజార్, బీసీ కాలనీ, ఎక్సైజ్ ఆఫీస్ రోడ్డు, లంబాడి తండా, ఎస్సీ కాలనీ, న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్, అయ్యప్ప గుడి, వైష్ణవి మిల్క్ ఫ్యాక్టరీ, పార్ బాయిల్డ్ రైస్ మిల్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాకర్లపల్లి గ్రామంలో..

సత్తుపల్లి, ఏప్రిల్ 12: మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో 11 కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8,00 నుంచి మధ్యాహ్నం 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో రూరల్ ఏఈ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

చింతకాని మండలంలో..

చింతకాని, ఏప్రిల్ 12: మండలంలోని చింతకాని, కొదుమూరు, పెద్దగోపతి విద్యుత్ ఉపకేంద్రాల 11 కేవీ పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ ఏఈ వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

'సువిధ' యాప్‌పై అవగాహన

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 12: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని రాజకీయ నాయకులకు సువిధ యాప్‌పై ఆర్డీవో మధుసూదన నాయక్ శుక్రవారం అవగాహన కల్పించారు. సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి తీసుకునేందుకు ఆన్‌లైన్ సింగిల్ విండో పర్మిషన్ క్లియరెన్స్‌గా ఈ యాప్ పనిచేస్తుందన్నారు. దరఖాస్తు విధానం, సమర్పించాల్సిన పత్రాలు తదితరాంశాలను వివరించారు.

నేడు మండల స్థాయి వాలీబాల్ పోటీలు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 12: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రత్నకిశోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటలకు పోటీలను ప్రారంభిస్తారన్నారు. పోటీలకు ముఖ్య అతిథులుగా తహసీల్దార్ ఉషాశారద, మధిర సీఐ మధు, ఎస్సై వెంకటేష్, ఎంపీడీవో సురేందర్, ఎంఈవో ప్రభాకర్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధి పని ప్రదేశం పరిశీలన

సత్తుపల్లి, ఏప్రిల్ 12: మండలంలోని సదాశివునిపేటలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు జాజిరి శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. కూలీల సమస్యలు తెలుసుకున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకొయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు హామీన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పసుపులేటి కళ్యాణి**, W/o : **(లేటు) వెంకట రామయ్య**, వయస్సు : 42 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 2-350, కైకొండాయిగూడెం, మల్లెమడుగు, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని, మల్లెమడుగు రెవిన్యూ ఖిలాకాలోని, కైకొండాయిగూడెం నందు గల ఇ.నెం. 13-4-123, (PTIN No. 1106043951) గల M.G.T. Roof House సంబంధిత ఖాళీ స్థల యుక్తముగా మొత్తం విస్తీర్ణం : 139-70 చ॥గ॥ = 116-80 చ॥మీ॥, నిర్మాణ వైశాల్యం - M.G.T. Roof House : 262-50 చ॥అ॥, A.C. Sheet Toilets : 41-25 చ॥అ॥, కలిగి విద్యుత్ ఫిట్టింగ్స్, శానిటరీ ఫిట్టింగులు, సమస్త ఫిక్చర్సు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 32/2022** గల స్థిరాస్తి మొత్తమునకు సరిహద్దులు : **తూర్పు:** మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, **పడమర :** పసుపులేటి కళ్యాణి గారి ఇల్లు, **ఉత్తరం :** మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, **దక్షిణం :** గొర్రెపాటి శేఖర్ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

జేసీబీలు, ట్రిప్పర్లు సీజ్, మైనింగ్‌కు అప్పగింత

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 12: కొద్ది రోజులుగా మండలంలో మట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. శుక్రవారం మండలంలోని మద్దులపల్లి, కాచిరాజుగూడెంలోని ప్రైవేట్ భూముల్లో మైనింగ్‌శాఖ అనుమతులు లేకుండా మట్టి త్రవ్వి రవాణ చేస్తుండగా ఎస్సై రామారావు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. రెండు జేసీబీలు, రెండు ట్రిప్పర్లను స్వాధీనం చేసుకొని మైనింగ్ అధికారులకు అప్పగించారు. ప్రైవేట్ భూముల్లో మై నింగ్ అనుమతులు లేకుండా మట్టిని త్రవ్వితే చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

'నవమి' విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

వీసీలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

వీసీలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, ఏప్రిల్ 12 : భద్రాచలంలో ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే శ్రీరామ నవమి, మహా పట్టాభిషేకం మహోత్సవాల కోసం నియమించబడిన అధికారులు ప్రత్యేక శ్రద్ధతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ క్యాంప్ ఆఫీసు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శ్రీరామ నవమి, పట్టాభిషేకం మహోత్సవాల కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య శిబిరంలో విధులు నిర్వహించే సిబ్బంది ఫోన్ నెంబర్లు, వారి లొకేషన్లను డీఎంహెచ్‌వో దగ్గర పెట్టుకోవాలని తెలిపారు. స్వామి వారి కల్యాణం వీక్షించడానికి వచ్చే బాలింతల కోసం రెండు సెంటర్లను ఏర్పాటు చేయాలని, మహిళలకు అవసరమైన ఏర్పాట్లను జిల్లా మహిళా సంక్షేమాధికారి చూడాలన్నారు. ముఖ్యంగా శానిటేషన్ విషయంలో పంచాయతీ సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. కల్యాణం జరిగే మిథిలా ప్రాంగణంలో ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం సమాచార కేంద్రాలు ఏర్పాటు చేసి, మైక్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీరు అందుబాటులో ఉంచాలని చెప్పారు. భక్తుల కోసం ప్రస్తుతం 100 టాయిలెట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అదనంగా మరో 150 తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్ణశాలలో కూడా ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా నిర్మించాలని చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, ఆర్డీవో దామోదర్‌రావు, డీఎంఅండ్‌హెచ్‌వో శిరీష, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేశ్, డీడబ్ల్యూవో విజేత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షరీఫొద్దీన్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలి

నూతన మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల సమీక్షలో మంత్రి తుమ్మల

సమీక్షిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, ఏప్రిల్ 12: వీలైనంత తొందరగా కొత్త మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజి నిర్మాణంపై తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత కాంట్రాక్టర్, బిల్డింగ్ డిజైన్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో శుక్రవారం ఖమ్మంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. డిజైన్ బాగుందని అన్నారు. అయితే, తరగతి గదులు, హాస్టల్ బిల్డింగ్స్, ప్రొఫెసర్స్ క్వార్టర్స్, స్టాఫ్ క్వార్టర్స్, క్రీడా మైదానం నిర్మించాల్సి ఉందన్నారు. అయితే, కేటాయించిన స్థలంలో ఏ బిల్డింగ్ ఎక్కడ నిర్మిస్తే బాగుంటుందో అనే విషయం గురించి కాలేజీ సూపరింటెండెంట్, అధ్యాపకులతో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఆ తరువాత వెనువెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అంతేకాకుండా, మెడికల్ కళాశాలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఎవరైతే మట్టి కోసం గుంతలు తవ్వారో వాళ్లతోనే గుంతలు పూడ్పించి చదును చేయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకోసం జిల్లా మైనింగ్ అధికారులతో చర్చిస్తామని అన్నారు.

సీత్లానాయక్‌కు డాక్టరేట్ ప్రదానం

అవార్డు అందుకుంటున్న సీత్లా నాయక్

ఖమ్మం, ఏప్రిల్ 12: ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, గాయకుడు హలావత్ సీత్లానాయక్‌కు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ బాధ్యులు ఈ నెల 6న డాక్టరేట్ ప్రదానం చేశారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్ శ్రీశారదా కల్చరల్ లైవ్ స్టూడియోలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో సముద్రాల వేణుగోపాలాచారి హాజరై సీత్లానాయక్‌కు డాక్టరేట్ పట్టా అందచేశారు. కవిత, గాన, చిత్ర, పర్యావరణ రంగాల్లో సీత్లానాయక్ చేసిన విశేష కృషిని గుర్తించి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు పీవీపీ అంజనీకుమారి, అధ్యక్షురాలు డాక్టర్ ఎన్.ఇందిర, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆలూరి విల్సన్‌లు అతడికి ఈ ప్రశంసాపత్రాన్ని అందచేశారు. అలాగే, ఈ ఏడాది ఫిబ్రవరిలో కూడా కళానిలయం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శకుడు కే.విశ్వనాథ్ జయంతి సందర్భంగా హైదరాబాద్ త్యాగరాయగానసభలో హైకోర్టు న్యాయమూర్తులు సుధారాణి, రానిశ్, రాధారాణి ఈ తదితరులు సీత్లానాయక్‌కు స్వర్ణ నంది పురస్కారం అందచేశారు. కాగా, డాక్టరేట్ పొంది ఖమ్మం ఖ్యాతానికి ఇనుమడింపజేస్తున్న సీత్లానాయక్‌కు ఖమ్మంలోని పలువురు సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.

పగడాల భరత్ మృతికి మంత్రి పువ్వాడ సంతాపం

ఖమ్మం: పగడాల మల్లేశ్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి: పరామర్శిస్తున్న సండ్ర

ఖమ్మం, ఏప్రిల్ 12: సీపీఐ నాయకుడు పగడాల మల్లేశ్ కుమారుడు పగడాల భరత్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. భరత్ మరణ విషయం తెలుసుకున్న అజయ్‌కుమార్.. ఫోన్ ద్వారా మల్లేశ్‌ను పరామర్శించారు. భరత్ మృతి బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అజయ్‌కుమార్ తరపున అతడి పీఏ రవికిరణ్, డీసీసీబీ, సుడా మాజీ చైర్మన్లు కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు మల్లేశ్‌ను అతడి నివాసంలో పరామర్శించారు.

సండ్ర పరామర్శ

సత్తుపల్లి/వేంసూరు, ఏప్రిల్ 12: కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కొమ్మినేని లక్ష్మినారాయణ, వేంసూరు మండలంలోని గొల్లగూడెం గ్రామస్తుడు మల్లెంపాటి నరేంద్ర శుక్రవారం మృతిచెందారు. మృతదేహాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

వెంకయ్య మృతికి నివాళి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 12: మండలంలోని తల్లంపాడు గ్రామానికి చెందిన జిల్లా గౌడ సంఘం సీనియర్ నాయకుడు నల్లమాస వెంకయ్య(75) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందారు. శుక్రవారం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ నాయకులతో కలిసి వెంకయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గౌడ సంఘం అభివృద్ధికి వెంకయ్య చేసిన సేవలను కొనియాడారు. నివాళి అర్పించిన వారిలో సంఘం జిల్లా కార్యదర్శి కుమిలి శ్రీనివాసరావు, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పర్సా రమేష్ గౌడ్, సీనియర్ వైద్యుడు బొల్లికొండ శ్రీనివాసరావు, బోడపట్ల వెంకన్న, వడ్డబోయిన నర్సింహారావు, బోడపట్ల సుదర్శన్, కట్టికోల వెంకన్న, నరాటి సతీష్, భాస్కర్, నాగేశ్వరరావు, గోపి, ఉపేందర్, వడ్లకొండ శ్రీనివాస్ తదితరులున్నారు.

కోటయ్యకు నివాళి

మధిరరూరల్, ఏప్రిల్ 12: కోఆపరేటివ్ బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఈఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు నున్న సుందర్‌రావు తండ్రి కోటయ్య గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. మండలంలోని బయ్యారం గ్రామంలో ఆయన భౌతికకాయాన్ని డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో బయ్యారం సొసైటీ అధ్యక్షుడు మూల మధుకర్‌రెడ్డి, మేనేజర్ రాంబాబు తదితరులు ఉన్నారు.

'సెర్ప్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా'

ఎన్నికైన సెర్ప్ జిల్లా కమిటీ బాధ్యులు

ఖమ్మం, ఏప్రిల్ 12: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు జంగం లక్ష్మణ్ రావు అన్నారు. సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా జంగం లక్ష్మణ్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా సురేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి రాయల తిరుమలరావు, కోశాధికారి మామిళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పాలడుగు హరినారాయణ, కందుకూరి శ్యామ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా వల్లూరి కల్పన, బట్టు నాగ పుల్లారావు, మహిళా ప్రతినిధులుగా ప్రతాపనేని శారద, గుగ్గిళ్ల అశోక్‌రాణి, ప్రచార కార్యదర్శిగా మాదాసు వెంకటరామారావు, లీగల్ అడ్వైజర్‌గా పిడమర్తి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

'సీతారామ'ను రిజర్వాయర్‌తో అనుసంధానించాలి

వైరా టౌన్, ఏప్రిల్ 12: సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాల్వను వైరా రిజర్వాయర్‌కు అనుసంధానించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన విస్తృత సమావేశం శుక్రవారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగటింది. రాంబాబు మాట్లాడుతూ.. ఇలా అనుసంధానిస్తే మరింత ఆయకట్టుకు సాగు నీరు అందుతుందని అన్నారు. నాయకులు చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, సుంకర సుధాకర్, హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వేద గణితం విజేతలకు ప్రశంసాపత్రాలు

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 12: స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులు మూడు నెలలపాటు వేద గణితంలో శిక్షణ పొందారు. వేద గణితం పోటీ విజేతలను ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు అభినందించి, ప్రశంసాపత్రాలు అందించారు.

సెక్యూరిటీ పోస్టుల తనిఖీ

సత్తుపల్లి, ఏప్రిల్ 12: జేవీఆర్, కిష్టారం ఓసీల్లోని సెక్యూరిటీ పోస్టులను కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జేవీఆర్ ఓసీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అజుముద్దీన్, సెక్యూరిటీ జమిందార్ దేవదానం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా నామాను గెలిపించాలి

నాయకులతో సమావేశమైన సండ్ర

వేంసూరు, ఏప్రిల్ 12: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. పార్టీ మండల నాయకులతో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. గెలుపునకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

జమలాపురం ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

శ్రీవారి పాదాల వద్ద పూజలు చేస్తున్న అర్చకులు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 12: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. పూజ ల్లో భాగంగా అర్చకులు ప్రాతఃకాల అర్చనలు, అభిషేకాలు, గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు నుంచి స్వామివారి పాదాలకు పంచామృత అభిషేకం, శ్రీవారి పాదాల వద్ద పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకాలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీవారు గజవాహనంపై ఊరేగింపుగా భక్తులు, గ్రామస్తులు, కోలాట బృందాలు, గోవింద నామ స్మరణల మధ్య గిరిప్రదక్షిణ చేశారు. కార్యక్రమంలో కొత్తూరు జగన్మోహన్‌రావు, ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఉప్పల వెంకటజయదేవశర్మ, కే.విజయకుమారి, ఉప్పల శ్రీనివాస్, విజయదేవశర్మ, రాజీవ్‌శర్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 12: వేసవి కాలంలో పశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకురాలు డాక్టర్ అరుణ అన్నారు. శుక్రవారం మండలంలోని దారేడు, పడమటి తండాల్లో ఆమె మండల పశువైద్యుడు అనంతుల హరీష్‌తో కలిసి పర్యటించారు. ఇటీవల ఈ గ్రామా ల్లో పశువులకు గాలికుంటూ టీకాలు వేశారు. నాటికి నేటికీ పశువుల్లో లక్షణాలను తెలుసుకునేందుకు పశువులకు పరీక్షలు నిర్వహించామని హరీశ్ తెలిపారు. వేసవి దృష్ట్యా పశువులకు సరైన మేత వేయడంతో పాటు అవసరమైన నీరు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఇంటర్నిషిప్ వైద్య విద్యార్థులు మహేశ్, వైష్ణవి, సిబ్బంది శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

18 వరకు జీతాలు చెల్లించకపోతే సమ్మె చేస్తాం

మధిర, ఏప్రిల్ 12: ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌లో పనిచేస్తున్న పేషెంట్ కేర్, సెక్యూరిటీ, పారిశు ధ్య కార్మికులకు 8 నెలల పెండింగ్ వేతనాలను ఈ నెల 18 వరకు చెల్లించకపోతే నిరవధిక సమ్మె తప్పదని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు హెచ్చరించారు. శుక్రవారం ఆయన కార్మికులతో కలిసి మధిర మెడికల్‌లో సమ్మె నోటీసు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా 8 నెలలైనా ఇంతవరకు జీతాలు అందలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 18 లోపు మొత్తం జీతాన్ని విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో చెరుకూరి వెంకటేశ్వరరావు, ఎంగల ఆనంద రావు, రాజు, కుమార్, మదన్, శాంతి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

రేపు కరీంనగర్‌లో 'పటేల్ యూత్ గర్జన' సభ

రఘునాథపాలెం, ఏప్రిల్12: కరీంనగర్‌లో ఆదివారం జరిగే పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలని టీఎంకేజేఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కూరాకుల గోపి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మున్నూరుకాపులకు పటేల్ గెజిట్ సాధన, వెయ్యి మంది విద్యార్థుల కోసం హాస్టల్ నిర